# బిరుదు ప్రదానం

వి. వి. మాణిక్యాలరావు బి. ఏ.

*

మామూలుగా, మాష్టర్లకి వచ్చినంత త్వరగా 'నిక్ నేమ్సు' సామాన్యులకిరావు. స్టూడెంట్సు ధర్మమాఅని, యెవరైనాకొత్త మాష్టరు స్కూలుకి వచ్చారూ అంటే, వారు సమర్థులైతే సరేసరి. లేకపోతే నెల తిరక్కపూర్వమే యేదో బిరుదును ప్రసాదిస్తారు. యెవరికి యేబిరుదు లియాలో వారికా బిరుదులియ్యటం వీరికిమామూలు.

నేను ఫోర్తుఫారం చదివేరోజుల్లో మాస్కూల్లో ఓమాష్టారుండేవారు. ఆయన శోచనీయం అన్నమాట రోజుకి అధమం అరవైసార్లయినా అంటూండేవారు. అందుచేత ఆయనకి 'శోచనీయం' అనే బిరుదు ప్రసాదించారు. ఓస్కూల్లో ఓమాష్టారుండేవారు. ఆయన ఒకరోజున క్లాసులో పాఠంచెప్తూ యేదో బోర్డుమీద రాయవలసి సుద్దముక్కకోసం జేబులో చెయ్యిపెట్టి బయటికితీశారు. కాని—ఆశ్చర్యం! అది సుద్దముక్కకాదు—అల్లముక్క. పాపం! బజారునుంచి యింటికి అల్లంతేవడంలో జేబులోవుండి పోయియుండవచ్చు. అప్పటినుండి ఆయనకి 'అల్లంముక్క' పేరు సార్థకనామమైంది.

ఓమాష్టారుండేవారు. ఆయన మహాకోపిష్టి. ఓరోజున అల్లరిచేసిన కుర్రాణ్ని చీవాట్లువేస్తూ 'ఏమిటిరా నీఅల్లరి చింతపిక్కమొహం నువ్వూను' అన్నారట. దాంతోటివారికి 'చింతపిక్క' బిరుదప్రదానం జరిగింది.

మరోమాష్టారుకి పకోడీలంటే మహాయిష్టంట. అందుచేత ఆయనకి 'పకోడి' అనే నామకరణం చేశారు మనస్టూడెంట్సు. ఇంకో మాష్టారుకి 'కంద్పిలక' అనేబిరుదు. ఆయన యెర్రగా కందగడ్డలా వుంటాడు. పైగా ఆయనకో పిలక అందుచేత వారికి ఆ బిరుదు.

అవి నేను యింటర్మీడియట్ చదివే రోజులు. ఓరోజున మాఆప్షనల్ చెప్పే మాష్టారు 'ఏముందోయ్, యిదంతా వుత్త మాయోయ్ నేను పరీక్షకి వెళ్ళినప్పుడు పది ముఖ్యమైన essays బట్టీ పట్టివెళ్ళానోయ్. అందులో అయిదు వచ్చాయి. దాంతోటి మనకి యూనివర్సిటీ వచ్చింది' అన్నారు. ఆమర్నాడు కాలేజీగోడలనిండా ఆమాష్టారిపేరు — దానిపక్కన 'వుత్త మాయ' అన్నపేరు ప్రత్యక్షమయాయి.


## కథాంజలి

| | |
|---|---|
| విడిప్రతి | 0–3–0 |
| సంవత్సర చందా | 3–4–0 |

(ప్రత్యేక సంచికలతోసహా)

ఓమాస్టారు కొన్ని సినిమాలకి మాటలు పాటలు వ్రాశారుట, ఎవరైనా ఆయన్ని 'ఏమిటండీ మాస్టారూ! ఆ సినీమాలో అక్కడ సంభాషణ యేమీ బాగా లేదండీ' అంటే 'అవునోయ్. నేనూనీతోటి యేకీభవిస్తున్నా. అక్కడ ఆసంభాషణ బాగుండదంటున్నా డైరెక్టరు 'అలాకాదు —వుండాల'న్నాడు మరి మనమేంచేస్తాం' అనేవారు. "మేస్టారూ, అక్కడ సంభాషణ అత్యద్భుతమండీ" అంటే ఇదిగో నువ్వు నమ్మతావో నమ్మవోకాని ఆ సంభాషణ అక్కడ వుంచడంకోసం డైరెక్టరుతో యెంత దెబ్బలాడా ననుకున్నావ్" అనేవారు. ఈయనకి తగినబిరుదు ఏమిటా అని ఆలోచించారు మనబిరుద ప్రదాతలు. ఆఖరుకు 'కోతలరాయుడు' అనే బిరుదు ప్రసాదించారు అయ్యగారికి.

ఈబిరుదులు ప్రతీవారికీ యియ్యరు. ఎవరు సమర్థులోచూసి వారి అర్హతలను బట్టి ఆయాబిరుదులను వారికి ప్రసాదిస్తారు. తల్లితండ్రులు నామకరణ మహోత్సవాలు చేస్తే ఏమహోత్సవాలు లేకుండానే నామకరణంచేస్తారు మనబిరుద ప్రదాతలు. వీరెంత స్వార్థరహితులో చూశారా?





## బిటాకేఫిన్ (తలనొప్పి బిళ్ళలు)

తలనొప్పి, పంటినొప్పి, కాళ్లనొప్పి, నిద్రలేకుండుట, కీళ్ళనొప్పులు, మలేరియా, స్త్రీల బహిష్టునొప్పులు, ఆలసట వగైరా అన్నిటికి గ్యారంటీగా పనిచేయును.

వాడుకొనువిధము పొట్లములోనుండును. పొట్లం 3 బిళ్ళలు 1 అణా.

## బిటాలాక్స (చాక్లెట్ భేది బిళ్ళలు)

సుఖవిరేచనౌషధము

ఇది చాక్లెట్ భేధి బిళ్ళలు, సుఖవిరేచనము కలిగించి మలబద్ధకమును పోగొట్టి మంచి జీర్ణశక్తి నిచ్చును.

అన్నిచోట్ల దొరకును. పొట్లం 2 బిళ్ళలు 1 అణా.




స్టాకిస్టులు :— దాదా అండ్ కంపెనీ, పి. టి. మద్రాస్.

తయారుచేయువారు :

**Bombay Tablet Manufacturing Co., Post Box No. 2092, BOMBAY 2.**